www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

అక్రమ షెడ్ వైపు చూడని అధికారులు..!



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 18 | శుక్రవారం | 16 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



## పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

తొలిఅడుగు, డెస్క్ : పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. ఆయన సియాల్‌కోట్‌లోని ఒక సైనిక స్థావరాన్ని సందర్శిం

2లో..

## ఉగ్రవాదం అంతమయ్యే వరకు సింధూ ఒప్పందం నిలిపివేత



తొలిఅడుగు, న్యూఢిల్లీ : సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఆ దేశంతో చర్చలు

2లో..



## అత్యాచార బాధితురాలికి కోర్టులో ప్రపోజ్

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: అత్యాచారం కేసులో దోషికి విధించిన శిక్షను సుప్రీంకోర్టు గురువారం సస్పెండ్ చేసింది. దీనికి కారణం.. నిందితుడు, బాధితురాలు ఒకరినొకరు వివాహం చేసుకోవాలనే కోరికను వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు బీవీ నాగరత్న, సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం దంపతులను కోర్టు గదిలో ఒకరికొకరు పూలు ఇచ్చిపుచ్చుకోవాలని కోరింది. "మేం

2లో..

## తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుంది



తొలిఅడుగు, న్యూఢిల్లీ : బిల్లుల క్లియరెన్స్ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. దాన్ని ప్రశ్నిస్తూ ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము .. సుప్రీంకోర్టును ప్రశ్నించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద ఆమె సుప్రీంను వివరణ కోరారు. సుప్రీంను వివరణ కోరిన అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిం చారు. ఆ రిఫరెన్స్‌ను ఖండిస్తున్నట్లు ఆయన

2లో..




# తెలంగాణలో 22కోట్ల ఏళ్ల నాటి రాక్షసబల్లి అవశేషాలు

- ప్రాణహిత-గోదావరి లోయలో గుర్తింపు
- అన్నారం వద్ద 1980లలోనే అవశేషాల సేకరణ
- అప్పటి నుంచి కొనసాగిన పరిశోధనలు
- తాజాగా ఆ డైనోసార్ వయసు నిర్ధారణ
- రాక్షసబల్లికి 'మలేరీరాపర్ట్ కుట్టీ' అని నామకరణ

తొలిఅడుగు, హైదరాబాద్ : మంచు యుగం.. రాతి యుగం నాటి చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు లభ్యమైన తెలంగాణ ఇప్పుడు మరో ప్రాచీన యుగానికి నిలయమని తేలింది. అంటే.. 26 లక్షల సంవత్సరాల క్రితం నాటి మంచు యుగానికంటే ముందే.. ట్రయాసిక్ యుగంలోని తొలి భాగం(జురాసిక్ యుగం 20-25 కోట్ల సంవత్సరాల క్రితం)లోనూ తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఆధారాలు నిర్ధారణ అయ్యాయి. 1980లలో జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో.. ప్రాణహిత-గోదావరి లోయలోని అన్నారం అనే గ్రామానికి దక్షిణాన కిలోమీటరు దూరంలో శాస్త్రవేత్తలు ఓ రాక్షసబల్లి(డైనోసార్) అవశేషాలను గుర్తించారు. అప్పటి నుంచి కొనసాగిన పరిశోధనలు తాజాగా పూర్తయ్యాయి. ఈ పరిశోధనల్లో ఆ రాక్షసబల్లి వయసు 22.9-23.3 కోట్ల సంవత్సరాల మధ్య ఉంటుందని నిర్ధారణ అయ్యింది. ఆ అవశేషాలు ట్రయాసిక్ యుగంలో జీవించిన హరేరాసారియా వర్గానికి చెందినది శాస్త్రవేత్తలు తేల్చారు. ఇది మాంసాహార డైనోసార్. దక్షిణ అమెరికా వెలుపల ఈ జాతి

2లో..



## కర్ణాటక తరహా లైసెన్స్‌డ్ సర్వేయర్లు

### తొలిదశలో 5 వేల మంది నియామకం: పొంగులేటి

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో భూ లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా గ్రామ స్థాయిలో లైసెన్స్ సర్వేయర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కర్ణాటకలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని తెలంగాణలోనూ అమలు

2లో..




## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం

- రాష్ట్రంలో సైబర్ భద్రత పటిష్టతే లక్ష్యం
- సైబర్ దాడులు, ముప్పుల ముందస్తు గుర్తింపు
- పోలీసు ఐటీ మౌలిక వసతుల నిరంతర పర్యవేక్షణ



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం సైబర్ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఒక కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ క్లౌడ్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు, డిజిటల్ రక్షణ

2లో..




## హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : ముంబైకి చెందిన వసా యి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) పరిధి లో వెలుగుచూసిన భారీ కుంభకోణంపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది.

2లో..

## భారీగా పెరిగిన మెట్రో టిక్కెట్ ధరలు



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ లిమిటెడ్ ఊహించని షాకిచ్చింది. మెట్రో ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కనిష్ట టిక్కెట్ ధర రూ.12 నుంచి గరిష్ట టిక్కెట్ ధర రూ.75గా నిర్ణయించింది. పెంపు కంటే ముందు కనిష్ట ధర రూ.10, గరిష్ట ధర రూ.60గా ఉండేది. కాగా, పెంచిన ఛార్జీలు మే 17(శనివారం) నుంచి అమల్లోకి రానున్నాయి. నిత్యం మెట్రోలో ప్రయాణిస్తూ ఆఫీస్‌లకు వెళ్తున్న ప్రయాణికులకు ఈ పెంపు మరింత భారం కానుంది. ఈ ఛార్జీల పెంపుపై

2లో..

## పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

చడమే ఇందుకు కారణం. భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆయన అనుకరించారంటూ నెటిజన్లు మీమ్స్, వ్యంగ్యాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. ఈ పరిణామం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం పంజాబ్‌లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి సైనికులతో ముచ్చటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు. దీనికి మరుసటి రోజే, బుధవారం, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించారు. భారత దాడుల్లో దెబ్బతిన్నట్లు చెబుతున్న సైనిక స్థావరాన్ని ఆయన పరిశీలించి, అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ రెండు పర్యటనల మధ్య సారూప్యతను గమనించిన నెటిజన్లు షెహబాజ్ షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. మోదీ చర్యలను షెహబాజ్ అనుకరించారంటూ సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. "భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది" అని కొందరు ఎద్దేవా చేయగా, "ఓటమిని కూడా వేడుకగా జరుపుకుంటారా?" అంటూ మరికొందరు విమర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలోనూ పాకిస్థాన్, భారత్ తీసుకున్న పలు నిర్ణయాలను అనుకరించిన సందర్భాలున్నాయని నెటిజన్లు గుర్తుచేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయులకు వీసాల రద్దు, ఆ దేశ హైకమిషన్ కార్యాలయంలో దౌత్య సిబ్బంది తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత వంటి చర్యలను ప్రకటించింది. దీని తర్వాత కొద్ది రోజులకే పాకిస్థాన్ కూడా దాదాపు అవే తరహా నిర్ణయాలను ప్రకటించింది. వాఘా సరిహద్దును మూసివేయడం, భారత దౌత్య సిబ్బందిని తగ్గించడం, భారతీయులకు వీసాలు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంది. అప్పుడు కూడా పాకిస్థాన్‌పై ఇలాగే విమర్శలు వెల్లువెత్తాయి.

## తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుంది


మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుందని సీఎం స్టాలిన్ వెల్లడించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే తమిళనాడు గవర్నర్ తమ రాష్ట్ర బిల్లులను ఆపినట్లు స్టాలిన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏజెండ్లు అయిన గవర్నర్ల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పరిచే ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు నాన్ బీజేపీ రాష్ట్రాలు ఒక్కటి కావాలని ఆయన కోరారు. రాష్ట్రపతి ముర్ము చేసిన రిఫరెన్స్‌కు సమాధానం ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ బిల్లుకు ఆమోదం ఆలస్యం అయితే, అప్పుడు ఆ బిల్లులకు ఓకే చెప్పినట్లేనా అని ఆమె సుప్రీంను ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో కూడిన లేఖను రాష్ట్రపతి పంపారు.

## తెలంగాణలో 22కోట్ల ఏళ్ల నాటి రాక్షసబల్లి అవశేషాలు

మొదటిపేజీ తరువాయి

రాక్షస బల్లిని కనుక్కోవడం ఇదే మొదటిసారి. ఈ డైనోసార్‌కు శాస్త్రవేత్తలు 'మలేరీరాప్టర్ కుట్టీ' అని పేరు పెట్టారు. ప్రాణహిత–గోదావరి లోయల్లోని మలేరీ ఘాట్ల వద్ద ఈ డైనోసార్ అవశేషాలు లభించడంతో ఆ ప్రాంతం పేరును.. తొలిసారి దీన్ని కనుగొన్న శాస్త్రవేత్త తారావత్ కుట్టీ పేరును కలిపి.. దీనికి 'మలేరిరాప్టర్ కుట్టీ' అని నామకరణం చేశారు. రాతి యుగానికి ముందు మంచు యుగం.. అంతకు ముందు ఉష్ణయుగం ఉన్నట్లు చరిత్రకారులు చెబుతుంటారు. ట్రయాసిక్ యుగంలోనూ వేడి ఎక్కువగా ఉండేదని చెబుతారు. అప్పటి వాతావరణ మార్పులకు అనుగుణంగా డైనోసార్లు ఎలా అభివృద్ధి చెందాయనే పరిశోధనలు ఇంకా సాగుతున్నాయి. తెలంగాణలో లభించిన డైనోసార్ అవశేషాలతో.. ఈ పరిశోధనల్లో మరింత వేగం పుంజుకోనున్నట్లు తెలుస్తోంది.



## భారీగా పెరిగిన మెట్రో టికెట్ ధరలు

మొదటిపేజీ తరువాయి

ఎల్ అండ్ టీ సంస్థ స్పందిస్తూ.. "మా విలువైన ప్రయాణీకుల నిరంతర మద్దతు, ప్రోత్సాహానికి మేం హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. హైదరాబాద్ మెట్రో రైలు సేవల నాణ్యతను అందరికీ నిర్వహించడానికి, పెంచడానికి అవసరమైన ఈ సవరించిన ఛార్జీల నిర్మాణాన్ని స్వీకరించడంలో మీ సహకారాన్ని మేం అభ్యర్థిస్తున్నాం" అని పేర్కొంది. కాగా లార్సెన్ అండ్ టూబ్రో అనుబంధ సంస్థ అయిన ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రాజెక్ట్ డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన అమలు చేస్తారు. సెప్టెంబర్ 4, 2010న అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో రాయితీ ఒప్పందం కుదుర్చుకుంది.

## ఉగ్రవాదం అంతమయ్యే వరకు సింధూ ఒప్పందం నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

జరుపుతామని అన్నారు. కాల్పుల విరమణ నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతను భారత్ పునఃపరిశీలించాలని పాకిస్థాన్ కోరింది. పాక్ జలవనరుల మంత్రిత్వ శాఖ ఈ మేరకు భారత విదేశాంగ శాఖకు లేఖ రాసింది. కాగా, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ వినతిపై ఆయన స్పందించారు. 'సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేశాం. విశ్వసనీయంగా, తిరిగి మార్చలేని విధంగా సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఆపే వరకు ఈ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుంది' అని తెలిపారు. మరోవైపు పాకిస్థాన్‌తో చర్చించాల్సిన ఏకైక అంశం కశ్మీర్‌పైనే అని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. 'పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయాలి. ఆ చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

## కర్ణాటక తరహా లైసెన్స్‌డ్ సర్వేయర్లు

మొదటిపేజీ తరువాయి

చేయడానికి కార్యచరణ రూపొందిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలిదశలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నామని, ఇందుకోసం ఈ నెల 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులకు సర్వే అకాడమీలో 50 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కర్ణాటకలో అమలవుతున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు.

## అత్యాచార బాధితురాలికి కోర్టులో ప్రపోజ్



మొదటిపేజీ తరువాయి

భోజన సమయంలో వారిద్దరినీ కలిశాం" అని న్యాయమూర్తులు వారిద్దరు పూలు ఇచ్చిపుచ్చుకునే ముందు చెప్పారు. ఇద్దరూ ఒకరినొకరు వివాహం చేసుకోవాలనే కోరికను వ్యక్తం చేయడంతో నిందితుడికి శిక్షను సస్పెండ్ చేస్తూ వారు (అత్యాచార నిందితుడు, బాధితురాలి) ఒకరినొకరు వివాహం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని సుప్రీంకోర్టు తెలిపింది. వివాహ వివరాలను తల్లిదండ్రులు నిర్ణయిస్తారని వెల్లడించింది. వివాహం వీలైనంత త్వరగా జరుగుతుందని మేం ఆశిస్తున్నామని కోర్టు పేర్కొంది. కాగా మే 6 నాటి ఆదేశాల మేరకు ఈ రోజు ఈ కోర్టు ముందు ఇరు వర్గాలు హాజరయ్యాయి.

– కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

అదే సమయంలో మరొక కేసులో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి కీలక ఆదేశం ఇచ్చింది. పిల్లలపై లైంగిక నేరాల కేసులను ప్రత్యేకంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికన ప్రత్యేక పోక్సో కోర్టులను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కేసులకు ప్రత్యేక కోర్టుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల విచారణ పూర్తి చేయడానికి నిర్దేశించిన కాలపరిమితిని పాటించడం లేదని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పిబి వరలేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.

## గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

కవచాన్ని బలోపేతం చేయనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ దాడుల నేపథ్యంలో వాటిని ముందస్తుగా గుర్తించి, నిరోధించడానికి గూగుల్ క్లౌడ్ అందించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపకరించనుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ పోలీసు శాఖ సైబర్ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు. గూగుల్ క్లౌడ్ సహకారంతో సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. అంతేకాకుండా, పోలీసు శాఖకు సంబంధించిన ఐటీ మౌలిక సదుపాయాలను నిరంతరం కనిపెట్టుకుని ఉండటం ద్వారా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలనైనా తక్షణమే గుర్తించి, తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది సైబర్ బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి దోహదపడుతుంది. ఈ అవగాహన ఒప్పందం మూడేళ్ల కాలవ్యవధి కలిగి ఉంటుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ వెల్లడించారు.



## భారత్‌లో ఐఫోన్ల తయారీపై యాపిల్ సంస్థకు ట్రంప్ కీలక సూచన

తొలిఅడుగు డెస్క్ : భారత్‌లో ఐఫోన్ల తయారీని చేపట్టవద్దని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్‌కు సూచించినప్పటికీ, టెక్ దిగ్గజం మాత్రం తన ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. భారత్‌లో ఉత్పత్తిని విస్తరించడం ద్వారా యాపిల్‌కు గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. భారత్‌లో తయారీ రంగం అంతర్జాతీయ స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు అనుకూలంగా ఉందని, ఇక్కడ ఉత్పత్తి చేయడం ద్వారా యాపిల్ వంటి సంస్థలు పోటీతత్వాన్ని అందిపుచ్చుకోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక శాతం జూన్ త్రైమాసికం నుంచి "మేడ్ ఇన్ ఇండియా" ట్యాగ్‌తో ఉంటాయని యాపిల్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో, ఈ ప్రయోజనాలను కంపెనీ గుర్తించాలని వారు సూచించారు. "కంపెనీల పెట్టుబడి నిర్ణయాలు వారి పోటీతత్వంపైనే ఆధారపడి ఉంటాయి" అని వారు పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో భారత్‌లో తమ పెట్టుబడి ప్రణాళికలను మార్చుకునే ఉద్దేశం లేదని యాపిల్ కంపెనీ వర్గాలు స్పష్టం చేశాయి. దేశంలో భారీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన షెడ్యూల్ ప్రకారమే ముందుకు సాగుతుందని కంపెనీ ప్రతినిధులు వార్తా సంస్థ పీటీఐకి తెలిపారు.



పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఖతార్‌లో జరిగిన ఓ వాణిజ్య సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ, "మిత్రమా, నేను నిన్ను బాగానే చూసుకుంటున్నాను. కానీ ఇప్పుడు మీరు భారత్‌లో తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని వింటున్నాను. మీరు భారత్‌లో నిర్మించవద్దు. భారత్ ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటి, కాబట్టి అక్కడ అమ్మడం చాలా కష్టం," అని టిమ్ కుక్‌తో అన్నట్లు తెలిపారు. యాపిల్ తన ఫ్యాక్టరీలను అమెరికాకు తరలిస్తుందని కూడా ట్రంప్ పేర్కొన్నప్పటికీ, కంపెనీ నుంచి అలాంటి ప్రకటన వెలువడలేదు.

# ప్రైవేటు పాఠశాలల బస్సులు ఫిట్ నెస్ ఉండేలా చూసుకోవాలి : ఆర్టీవో

తొలిఅడుగు కొండాపూర్ : ప్రైవేటు పాఠశాలల బస్సుల యాజమాన్యాలు ఆయా స్కూలు బస్సులకు సంబంధించిన బస్సులు కండీషన్లో ఉండేలా చూసుకోవాలని కొండాపూర్ ఆర్టీవో సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నిబంధనలకు అనుగుణంగా తమ తమ బస్సులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు తదితర జాగ్రత్తలు పాటించేలా చూడాలని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబందనలకు విరుద్ధంగా ఉండొద్దని సూచించారు.

బస్సు ముందు వెనుక భాగంలో "స్కూల్ బస్సు" అని స్పష్టంగా రాసి ఉండాలని, బస్సులో ప్రథమ చికిత్స పెట్టె తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

కిటికీలకు గ్రిల్స్ తప్పనిసరిగా ఉండాలని, అగ్నిమాపక యంత్రం ఉండాలన్నారు.

సీట్లు కంపార్ట్‌మెంట్ రూపంలో ఉండాలని విద్యార్థులను రక్షించే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. బస్సు డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని

డ్రైవర్ బస్సు నిర్వహణ, భద్రత ఇతర నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు.

బస్సుని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అవసరమైన మరమ్మత్తులు చేయాలన్నారు.

బస్సు గంటకు 50 కి.మీ కంటే ఎక్కువ వేగంతో నడపకూడదని.

బస్సు బ్రేక్, లైట్లు, టైర్లు మరియు ఇతర భాగాలు బాగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి.





భద్రతా నియమాలు:

పాఠశాలలు బస్సుల భద్రతా నియమాలను పాటించాలి వాటిని అమలు చేయాలి.

పాఠశాలలు బస్సులను భద్రత కోసం తనిఖీ చేయించాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని

బస్సులో ప్రయాణించే విద్యార్థుల భద్రత కోసం రోడ్డు పక్కన పాఠశాలలు జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు బస్సు ముందు వెనుక పాఠశాల పేరు మరియు టెలిఫోన్ నంబర్ ఉండాలి. బస్సులో సహాయక సిబ్బంది ఉండాలని పలు నియమ నిబందనలను తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాలల యాజమాన్యాలు, ఎంవీఐలు నవీన్, క్రిష్ణవేణి, సునీత ఉన్నారు.

# అక్రమ షెడ్ వైపు చూడని అధికారులు..!

## - హైడ్రా రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లే ఆలోచనలో స్థానికులు



హఫీజ్ పేట్ దగ్గర

- ఫైర్ సేఫ్టీ ఎక్కడ.. హైడ్రా చెప్పిన వినని అధికారులు
- నివాస ప్రాంతాలలో విచ్చలవిడిగా షెడ్ల నిర్మాణాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- అధికారుల అండతోనే నిర్మాణాల..?



ప్రేమ్ నగర్ చౌరస్తా దగ్గర షెడ్

శేరిలింగంపల్లి, తొలిఅడుగు : అక్రమ నిర్మాణాలు ఎన్ని జరుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా రోజు రోజుకు ఈ నిర్మాణాలు రెట్టింపు వేగంతో దూసుకెళ్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. కళ్ల ముందు సాక్ష్యంగా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న అధికార యంత్రాంగం లో ఏ మాత్రం చలనం లేకపోవడమే పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే పరోక్షంగా అక్రమ నిర్మాణదారుల వెనుక అధికారులు ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



గౌతమీ ఎంక్లవే దగ్గర పిర్యాదు ఇచ్చిన రోజు

**- అక్రమంగా షెడ్ల నిర్మాణం**

కొండాపూర్ డివిజన్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణం జోరందుకున్నాయి. వీటిపై ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌతమీ ఎంక్లవే గేటు అనుకోని ఉన్నా ప్లాట్ నెంబర్ 99,100 లో ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకోని ఆ స్థలంలో భారీ గోదాం నిర్మిస్తున్నారు. అలాగే ప్రేమ్ నగర్ చౌరస్తా లో మరో షెడ్ పురుడు పోసుకుంటుంది. అయితే ఇటువంటి అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నా అధికారుల్లో మాత్రం చలనం కన్పించడం లేదు. ఫలితంగా అక్రమ నిర్మాణదారులు యదేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు.

ఇదే శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం పరిధిలో వారం రోజుల కిందట సెంటరో మరియు ఆర్ కె కలెక్షన్స్ పూర్తిగా దగ్ధం అయిన సంగతి మందరికి తెలిసిందే కారణం ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేని కనుక అయితే జన నివాసా ల మధ్య ఇలాంటి అక్రమ నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా గోదాం ల రూపంలో నిర్మిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అందరికి ఆచార్యనికి గురించేస్తుంది.

**- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు...!**

జి హెచ్ ఎం సి పరిధిలో జరుగుతున్న ఫైర్ ఆక్సిడెంట్ ల పై హైడ్రా కమీషనర్ రంగనాథ్ అధికారులతో సమీక్షలు జరిపి 15 మీటర్ల పైన ఉన్న నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని అంతకంటే తక్కువ ఎత్తు ఉన్న నిర్మాణాలకు హైడ్రా పర్మిషన్ తీసుకోవాలని చెప్తున్నప్పటి శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులకు మాత్రం ఇలాంటి నిబంధనలు పట్టవు. గ్రౌండ్ ఫ్లోర్ కి అనుమతి తీసుకోని ఏకంగా షెడ్ నిర్మిస్తున్న తాయిలాలకు అలవాటు పడ్డ అధికారులు పిర్యాదులపై కాలయాపన చేస్తూ అక్రమ నిర్మాణదారులకు మద్దతుగా నిలస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ వాటిపై ఇప్పటి వరకూ ఎటూ స్పందించలేదని పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. తామంతా ఫిర్యాదు చేసినా కనీసం ఒక్క రోజైనా పరిశీలనకు వచ్చిన దాఖలాలు లేవని పేర్కొంటున్నారు. సర్కిల్ కార్యాలయానికి వెళ్లి సంబందించిన అధికారికి అడగగా నోటీసులు ఇచ్చాము అంటూ కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు. చందానగర్ లో జరిగిన లాంటి ఘటన జరగముందే అధికారులు అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలన్ని కోరిన నిర్మాణదారులతో ఉన్న లొపాయికారి ఒప్పందం వల్లే చర్యలు తీసుకోవటం లేదని ఆరోపిస్తున్నారు.

**- అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు...?**

కళ్ల ముందు అక్రమాలు జరుగుతున్నా.. అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు సాగుతున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు మరింత బలాన్ని ఇస్తుంది. అయితే అధికారుల సంపూర్ణ అండ ఉండడంతోనే అక్రమ నిర్మాణదారులు ఎటువంటి బెరుపు లేకుండా తమ నిర్మాణాలను యదేచ్ఛగా సాగిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే నోట్ల కట్టలకు మరిగిన అధికారుల ఎంతకైనా వెనుకడుగు వేయడం లేదని .. అందినకాడికి లంచాల రూపంలో దండుకుంటూ పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిత్యం అక్రమాలు, అక్రమ నిర్మాణాలు, అనుమతులకు భిన్నంగా నిర్మిస్తే వాటిని నియంత్రించాల్సిన యంత్రాంగం .. పచ్చనోట్లకు పచ్చ జెండా ఊపి అక్రమాలకు అండగా ఉన్నామన్న సంకేతాలు ఇవ్వడంతోనే ఇలా జరుగుతుందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలు, ఇతర నిర్మాణాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి. లేకుంటే రానున్న రోజుల్లో మరింత అక్రమాలు జరిగే అవకాశం లేకపోలేదు.

**కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు...?**

ఎలాంటి నిర్మాణమైన చకచక కానియేచ్చు. పిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు, బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలకు దిగుతారు. ఇది శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధి కారులు చేస్తున్న నిర్వహకం.

**జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంల నిర్మాణం...**

సాధరణంగా భవన నిర్మాణానికి జీప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ త్రీ అనుమతులు జారీ చేస్తారు. జనావాసా మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు, కానీ సర్కిల్ 20 పరిధిలో ఎటువంటి అనుమతులు లే కుండా షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. గౌతమీ ఎంక్లవే దగ్గర, ప్రేమ్ నగర్ చౌరస్తా నుండి మదీనాగూడకు వెళ్లే దారిలో మియాపూర్ నుండి గచ్చిబౌలి వెళ్లే దారిలో హఫీజ్ పేట్ రాయల్ ఎన్ ఫీల్డ్ షోరూం పక్కన మరో షెడ్ నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది




గౌతమీ ఎంక్లవే షెడ్ ప్రస్తుతం



గచ్చిబౌలి లో మరో షెడ్

## గజ్వేల్ మార్కెట్ యార్డును సందర్శించిన బిజెపి నాయకులు





తొలిఅడుగు, గజ్వేల్, మే 15 : గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎత్తుచూపుతూ మార్కెట్ సెక్రటరీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ లు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి వాతావరణ శాఖ భారీ వర్షాలు ఉన్నాయని సూచనలు మార్కెట్ యార్డ్ పాలకవర్గానికి, మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ నుండి కూడా ఎలాంటి ముందస్తుగా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం పూర్తిగా విఫలమైన గజ్వేల్ మార్కెట్ యార్డ్ యాజమాన్యం

మార్కెట్ యార్డులో జల్లి మిషన్లు నాలుగు ఉంటే రెండు మాత్రమే నడుస్తున్నాయి మిగతా రెండు బ్రేక్ డౌన్ లో ఉన్నాయి ఆ రెండింటి కూడా ఎలక్ట్రికల్ ఫ్లక్స్ చెడిపోవడం వల్ల రైతులు జల్లి పట్టడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రైతులకు గన్ని బ్యాగు అందించడంలో ట్రక్ షీట్స్ రైతులకు కల్పించాల్సిన ఫెసిలిటీ కూడా నామ మాత్రంగానే ఉన్నాయి మార్కెట్ యార్డ్ లో ధాన్యం త్వరితగతిన షిప్పింగ్ చేసి రైతుల వద్ద కల్లాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం ఈరోజు ఉదయాన ఐదు గంటలకు భారీ వర్షం కారణంగా రైతుల ధాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని కూడా ఆంక్షలు లేకుండా మొత్తం కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతుకు క్వింటాలకు 500 బోనస్ గా చెల్లించాలని మరియు తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని తెలియజేస్తున్నాం..

ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ చెప్యాలా వెంకట్ రెడ్డి , మోర్చ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయనీ సందీప్ మగ్ధారి నరసింహ మైసా విజయ్ బార్ అరవింద్ పట్టణ కార్యదర్శి కొనే రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ నాగు ముదిరాజ్ గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి రామ్ ,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుంకుమ రాణి భక్తమాల స్వరాజ్యలక్ష్మి , ఓ బి సి మోర్చా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు, దువ్వల రాజు కార్యదర్శి కార్యదర్శి కేశ బోయిన రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం సత్యనారాయణ గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప్ రెడ్డీ



తొలిఅడుగు, గజ్వేల్, మే 15 : మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వంటేరు ప్రతాపరెడ్డి గారి ముఖ్య అనుచరుడు నీలం సత్యనారాయణ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈరోజు వంటేరు ప్రతాప్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ గౌడ్ అంత్యక్రియలో పాల్గొని పాడే మోసిన వంటేరు ప్రతాప్ రెడ్డి. తక్షణ ఆర్థిక సహాయం 50 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు వంటేరు ప్రతాప్ రెడ్డి అందించారు

సత్యనారాయణ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని ఒక మంచి కార్యకర్తను మంచి నాయకున్ని బిఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని అన్నారు, సత్యనారాయణ గౌడ్ లాంటి అనుచరున్నీ కోల్పోవడం చాలా బాధగా ఉందని వంటేరు ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు భగవంతుడు సత్యనారాయణ గౌడ్, ఆత్మకి శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు. సత్యనారాయణ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వారి వెంట మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, పొట్టల వెంకట్ గౌడ్, శేఖర్ గౌడ్, సర్పంచులు అర్జున్ మాధవరెడ్డి బిక్షపతి బిక్షపతి రాజు ఉదయ్ ఉన్నారు.

## సిద్దిపేట జిల్లా దిశ కమిటీ సభ్యురాలిగా కట్ట భాగ్యలక్ష్మి నియామకం



తొలిఅడుగు, గజ్వేల్, మే 15 : జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) సభ్యురాలిగా ములుగు మండలం వంటిమామిడి కి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు కట్ట భాగ్యలక్ష్మి నియమితులైనారు. ఈ కమిటీలో సభ్యురాలిగా నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, పార్లమెంట్ సభ్యుడు శ్రీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 16వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న దిశ విస్తృత స్థాయి సమావేశానికి హాజరు కావాలని అధికారిక ఆహ్వానం అందింది, ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన పెద్దలు గౌరవ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ గారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలపై స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

## కరీంనగర్ జిల్లా రబ్బి కమిటీ ఆధ్వర్యంలో చెల్పూర్ హైస్కూలు గ్రౌండ్లో రబ్బి ఆటల పోటీల ప్రారంభత్సవంలో పాల్గొన్న అకినేపల్లి శిరీష

తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 : కార్యక్రమానికి అతిథులుగా రిటైర్డ్ పి. ఈ. టి లు సారయ్య , రాజిరెడ్డి పాల్గొనగా ముఖ్య అతిథులుగా బిశిరీష ఆకినపెల్లి పాల్గొన్నారు.. రబ్బి జిల్లా ప్రెసిడెంట్ చిరంజీవి అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. శిరీష మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తును పొందడం కోసము శారీరక మరియు మానసిక దృఢత్వం అవసరమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న రబ్బి ప్రధాన కార్యదర్శి నిరంజన్ మరియు చెల్పూర్ హై స్కూల్ పి.ఇ.టి శ్రీనివాస్ కు విద్యార్థుల తరఫున, వారి తల్లిదండ్రుల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




## జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ పార్టీ నాయకులు

**- ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం**



తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 : స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి మరియు పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలని కండిస్తూ హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి, ఎంపీ ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో జమ్మికుంట మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ , జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజు , అధికార ప్రతినిధి రమ రెడ్డి , సట్ల సునీల్ గౌడ్,గండికోట సమ్మయ్య,ముకుంద సుధాకర్,అహ్మద్ పాషా,అప్పం మధు, పరశురాం గౌడ్, విజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మల్లికార్జున్, రాకేష్ గౌడ్, పసునూటి శివ, చిలుక హరీకుమార్, వీణవంక శివ, వెంకటేష్, రవీందర్, రాములు గారు, గంగభవాని, సమ్మయ్య, రాజు, సమిరెడ్డి, మరియు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మోడల్ స్కూల్లో 5 నుంచి ఇంటర్ ప్రవేశాలు

తొలిఅడుగు, మే 15 : మోడల్ స్కూల్, ధర్మారంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్‌సైట్‌లో ఉంచుతామని, 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. విద్యార్థులు :// 183.82.97.97/ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# సంపాదకీయం

ఆవిష్కరణల కాంతిలో
విశ్వమానవ ప్రగతి

తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను %-% శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది.

కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి-ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి.

ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

# పరిపాలన చేత కాక మాటలతో ఎదురు దాడి - కాంగ్రెస్ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం


**- సింగిరెడ్డి తిరుపతి రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు**





తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 :ఇల్లందకుంట మండల కేంద్రంలోనీ గరుడ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి బిజెపి మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినారు. పీసీసీ అధ్యక్షులు ఈటల రాజేందర్ కులము ప్రస్తావన తీసుకొచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వము మహేష్ కుమార్ గౌడ్ మీ కులగనలో ఈటల రాజేందర్ కులము నమోదు చేయలేదా, లేదా మీరు చేసిన కులగనన అంతా ఒక బూటకమా దీనికి సమాధానం చెప్పాలి. మీరు చేసిన కుల గణన సర్వేలో క్రిస్టియానిటీ మతం వారిని తక్కువగా చూపించడమే కాకుండా ముస్లింలను బీసీలలో కలిపి ఈ రాష్ట్రానికి సమాజానికి చాలా నష్టం చేశారు అది సరిపోదు అనుకోని ఇప్పుడు ఏకంగా సీనియర్ నాయకులు ఒక పార్లమెంటు సభ్యుడును పట్టుకొని నీ కులం ఏంటని అడిగి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారా తెలంగాణ ప్రజలు మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇక జగ్గారెడ్డి విషయానికి వద్దాం ఆయనే ఎప్పుడు ఎవరిమీద పిచ్చి పట్టిన వాడిలా అరుస్తాడో ఎవరికీ తెలవదు ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన గాని రాష్ట్రంలో ఉన్న ఇతర నాయకుల పైన ఎప్పుడు ఏ విధంగా సంస్కారం లేని నాయకుడు అని చెప్పడానికి సిగ్గుపడే జగ్గారెడ్డి ఎలా ప్రవర్తన ఉంటుందో మాకంటే మీకే బాగా తెలుసు కాబట్టి అలాంటి నాయకుల పార్టీ కాంగ్రెస్ పార్టీ వారి గురించి మాట్లాడితే ఈ ప్రజాస్వామ్య దేశంలో అలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉన్నారంటేనే అసహ్యం వేస్తుంది ఆ భాష కానీ ఆ విధానం కాని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటివారా రాజకీయ నాయకులు అని అనుమానం కలిగేటట్టుగా ఉంది కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా విన్నపము ఇలాంటి సంస్కారం లేని మీ నాయకులను సస్పెండ్ చేస్తారా లేదా వారి నోటికి తాళం వేస్తారో ఆలోచించండి లేనియెడల తెలంగాణ సమాజమే మీ పైన కాంగ్రెస్ పార్టీ పైన తిరగబడి మిమ్మల్ని భూస్థాపితం చేయక తప్పదు ఈటల రాజేందర్ వ్యక్తిత్వము రాజకీయ జీవితాన్ని ఒకసారి ఆలోచన చేస్తే మనకు అర్థమవుతుంది రాజకీయాలలో అజాతశత్రువుగా ఉంటూ అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ విమర్శకులను కూడా సత్యమర్శగా తీసుకొని రాజకీయాలు చేసే ఈటల రాజేందర్ పైనే ఈ విధంగా మాట్లాడుతున్నారు అంటే మిమ్మల్ని ఏమనాలి తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఈటెల రాజేందర్ ప్రస్థానము ఎంతో విశిష్టము మరియు ప్రత్యేకము ఉద్యమ సమయంలో ఉద్యమానికి కావలసిన ఆక్సిజన్ను అందించడమే కాకుండా కొవ్వొత్తిలా తను కరుగుతూ తెలంగాణ ఉద్యమానికి ఏ విధంగా సేవలందించారో మనకందరికీ విధితమే కాబట్టి మిత్రులారా తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా ఉండాలంటే మన నాయకుల మాట తీరు నడక నడత ఆదర్శంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, ఎండి షఫీ ఖాన్,శీలం శ్రీనివాస్,కందాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు,మట్ట పవన్ రెడ్డి, బక్కతట్ల రాజయ్య,ఉప్పు దుర్గన్న,మట్ట బాల్ రెడ్డి,బండి రాజు, దురిశెట్టి ఓంకార్,చదువు సాయి రెడ్డి, కళాల సంజీవ్, తుపాకుల సతీష్,జోడు సంపత్,నూనె శివ, బక్కతట్ల రాకేష్, కమ్మగోని అజయ్, బీనవేని అనిల్, మట్ట సుధాకర్ రెడ్డి, తిప్పరబోయిన సమ్మయ్య,నర్రా మధుకర్ రెడ్డి,శ్రావణ్, మేకల మురళి ,అశోక్, సంజీవ్, చంద్రమౌళి, రవి, స్వామిదాసు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను చూసి చెలించిన కల్నల్ (మాజీ సైనికుడు)డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి





తొలిఅడుగు, జనగామ, మే15 : వృద్ధులను చూసి చెలించిన కల్నల్ (మాజీ సైనికుడు)డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి మిట్ట మధ్యాహ్నం సమయం సుమారు ఒంటిగంట.. భగభగ మండుతున్న సూర్యుడు...అలాంటి వేడిలో వృద్ధ దంపతులు జనగామ ఫ్లై ఓవర్ పై నడుచుకుంటూ వెళు తున్నారు.. ఇంతలో ఒక కారు సడన్గా వచ్చి ఆ వృద్ధుల వద్ద ఆగింది... చక చక కారు దిగిన కల్నల్ బిక్షపతి ఆ వేడిలో ఫ్లై ఓవర్ పై వృద్ధుల నడకను చూసి చలించి తన కారులో వృద్ధులను ఎక్కించుకొని వారు ఎటు వెళ్లాలో అని అడుగుతూ బస్టాండ్ వైపు ఆ వృద్ధులను తీసుకెళ్లాడు.. ఆ వృద్ధుల సంతోషానికి అవధులు లేవు.. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు కల్నల్ బిక్షపతి ని అభినందించారు.

## చదువుతోనే. బంగారు భవిష్యత్




తొలిఅడుగు, గజ్వేల్, మే 15 : చదువు లేకపోతే సమాజంలో ఇబ్బందులు ఎదురుకోవలని .. ఉన్నత చదువులు చవితే సమాజంలో మంచి గుర్తింపు హోదా దక్కుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అబిప్రాయ పడ్డాడు. చదువుతోనే మహారాష్ట్రలోని మారుమూల గ్రామం నుండి గవాయ్ గారు ప్రధాన న్యాయమూర్తి స్థానానికి ఎదిగారని రఘునందన్ రావు తెలిపారు.

సిద్దిపేట జిల్లా ములుగు మండలం బస్వాపూర్ లో నూతనంగా ఆవిష్కరించిన డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గాయకుడు ఏపూరి సోమన్న తో కలిసి వారు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలో మత వ్యవస్థ తగ్గింది కానీ కుల వ్యవస్థ అలానే కొనగగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశాడు... రాముని దేవాలయానికి వెళ్ళే వారు అందరూ హిందువులే కానీ గ్రామంలో నేటికి మాదిగ వారి పల్లె మాల వారి పల్లె గానే పిలవబడుతున్నారు అంటూ మత,కుల తారతమ్యతను ఆయన తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ అంటే మాదిగ హక్కుల కోసంమే కాదని ఆరోగ్య శ్రీ, పెన్షన్ లు వాటి పథకాలు ఆవిష్కారం చేసేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి కులమతలకు సంబంధం లేకుండా అని వర్గాలకు అందేలా శ్రమించిన గొప్ప శక్తి అని కృష్ణ మాదిగ కొనియాడారు.

## న్యాయవాదుల గుమస్తా సంఘం ఏకగ్రీవ ఎన్నిక.



తొలిఅడుగు, జనగామ, మే15 : జనగామ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల గుమస్తా సంఘం ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది ఇందులో అధ్యక్షులుగా బైరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వల్లూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మల్లేష్, సహ కార్యదర్శిగా షాద శ్రవణ్, ఆర్గనైజర్ గా బత్తుల రాంబాబు, కోశాధికారిగా మారబోయిన ఉపేందర్ గా ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గ సభ్యులుగా తోకల రమేష్, గూడెపు అశోక్, రాపాక ఆంజనేయులుగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి కాజా పాషా పుష్కూరి రఘు, ఏదునూరి పోచయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వల్లూరి నరేష్ మాట్లాడుతూ పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే పనిలో అందరం కలిసి ముందుకు వెళుతూ మన సమస్యలను కూడా పరిష్కరించుకుందామని తెలపడం జరిగింది.

## పదిమంది పేకాట రాయుళ్ల అరెస్టు 20వేల రూపాయలు 9 సెల్ ఫోన్లు స్వాధీనం



తొలి అడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మే 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని పాములపల్లి మిషన్ భగీరథ పంప్ హౌస్ క్రింద పేకాట ఆడుతున్న పదిమంది పేకాటరాయలను అదుపులోకి తీసుకోవడం జరిగింది వారి వద్ద నుంచి 20వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ పాయం సత్యనారాయణ కూడా ఉన్నాడు. ఈ సందర్భంగా సిఐ జి అశోక్ మాట్లాడుతూ మండలంలో పేకాట కోడిపందాలు పశువుల అక్రమ రవాణా మొదలైన వాటిని సహించేది లేదని ఎవరైనా సమాచారం అందించినట్లయితే గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమాచారం ఉంటే 8712682093 నెంబర్ కి ఫోన్ చేయాలని తెలిపారు.

# తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నాలి







తొలిఅడుగు, జనగాం, మే 15 :జనగామ: జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇంటికి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ తాసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి మున్సిపల్ కమిషనర్ నెంబర్లు వేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ అడిగినప్పుడల్లా కమిషనర్ తాసిల్దార్ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ చెప్పుకుంటూ వాయిదా వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని అన్నారు 2012 2013 సంవత్సరం నాటి ప్రభుత్వం జనగామ పట్టణంలో ఇందులేని నిరుపేదలకు 114 మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగింది పట్టాలు ఇచ్చిన వారికి లోన్లు ఇవ్వకపోవడంతో ఇటీవల కాలంలో పేదలు తమ సొంత డబ్బుతో ఇంటి నిర్మాణం చేసుకున్నారు అక్కడ ఉండటానికి కరెంటు సౌకర్యం మంచినీటి సౌకర్యం రోడ్లు లేక ఉండలేని పరిస్థితి ఉంది అక్కడ ఉండటానికి మున్సిపాలిటీ డిపార్టుమెంటును ఇంటికి నెంబర్లు వేయమని కోరగా అట్టి భూమి శామీర్పేట గ్రామ పరిధిలో ఉన్నదని రెవెన్యూ డిపార్ట్మెంట్ అండర్ టేకింగ్ కింద మున్సిపాలిటీ చేసుకొని పట్టాలు ఇవ్వమని అడిగితే ఒకరి మీద ఒకరు చెప్తూ దాటవేస్తున్నారు 2003లో టిఆర్ఎస్ ప్రభుత్వం అర్బన్ డబల్ బెడ్ రూమ్ స్కీం కింద 54 ఇండ్లు నిర్మాణం మొదలుపెట్టి 144 డబల్ బెడ్ రూములు జి ప్లస్ టు కింద నిర్మాణం మొదలుపెట్టారు 2003 ఆగస్టు అదే భూమిలో అండర్ టేకింగ్ చేసుకున్నాము అని చెప్పి తిరిగి మళ్ళీ లేఔట్ చేసి తిరిగి ప్లాట్లు నెంబర్లు జనగామ ఆర్డిఓ పైసిల్దార్ సమక్షంలో డ్రా తీసి ప్లాట్లు గ్రామసభలో ఇవ్వడం జరిగింది వాటిలలో ఇండ్లు నిర్మించుకొని పేదలు ఉంటున్నారు వాటికి ఇంటి నెంబర్ వేయమని పదేపదే చెప్పిన పేదల మాటలను పట్టించుకోవడంలేదని అన్నారు 8 సంవత్సరాల కాలంలో 17 మంది సంత ఇంటి కల నెరవేరక ముందే చనిపోవడం జరిగింది ఇప్పటికైనా స్థానిక జనగామ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ కలిసి నెంబర్లు వేయాలి లేకపోతే జనగామ తాసిల్దార్ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జంగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జిల్లా కమిటీ సభ్యులు పోతుకులూరు పోతుకునూరి ఉపేందర్ ఎండి అజారుద్దీన్ భూక్య చందు నాయక్ బిట్ల గణేష్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం పాముకుంట్ల చందు పగిడిపల్లి బాలమణి బండ సౌందర్య రమావత్ నిత్య నాయక్ ఎండి గౌసియా ముసపట్ల జయ ఎర్ర రజిత ఎండి నాజియా అంజమ్మ భూనాద్రి వెంకటేష్ కచ్చ గళ్ళ వెంకటేష్ చిలివేరి ఉపేందర్ మాదాసి సుధాకర్ వెంగల్ దాస్ కుమార్ ఆర్య సంతోష లావణ్య పద్మ మల్లేష్ బాలస్వామి కవిత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వాడకం దారులకు నాణ్యమైన సేవలు అందించాలి - పి.వి.మదన్ మోహన్




తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 : వంట గ్యాస్ వాడకందారులకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే ఆ గ్యాస్ వాడకందారు సంస్థతో వ్యాపార అనుబంధాన్ని కొనసాగిస్తాడని అంబుజా గ్యాస్ ఏజన్సీస్ మేనేజింగ్ పార్టనర్ పి.వి.మదన్ మోహన్ అభిప్రాయపడ్డారు.

హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ ప్రాంగణంలో నేడు జరిగిన 36వ వార్షికోత్సవ సమావేశంలో సంస్థ మరింత స్థిరంగా ముందుకు సాగడానకి దిశా నిర్దేశం చేశారు. 1989 మే పదిహేనున అతి స్వల్ప గ్యాస్ కస్టమర్లతో ప్రారంభమైన సంస్థ మూడు పుష్కరాల కాలంలో సుమారు ఇరవై ఆరువేల ఇండేన్ కస్టమర్లకు సేవలందించే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. విభిన్న మనస్తత్వం కల కస్టమర్లు యల్పీజి యానంలో ఏలాంటి సమస్యలు లేకుండా ముందకు సాగాలో నేర్పిందని తెలిపారు. ముప్పై ఆరు సంవత్సరాల వ్యాపార వ్యాపార రంగాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఈ ప్రాంత ప్రజల తోడ్పాటు ఎంతో వుందని తెలిపారు. వంట గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా సిలిండర్ డెలివరి చేసేముందు కొన్ని నియమాలు పాటించాలని పిడిసి ముందస్తు తనికీ నిర్వహించడం ఓ రింగు లోపాలు గమనించ వచ్చని తెలిపారు. గత ఎప్రిల్ నుండి డిసెంబరు వరకు ప్రభత్వ పిలుపు మేరకు నిర్వహించిన బేసిక్ సేఫ్టీ చెక్ ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి సిలిండర్ వాడేవిధానం,లీకేజి సమయంలో టోల్ ఫ్రీ నంబర్ 1906 డయల్ చేయడం లాంటి అనేక విషయాలపై అవగాహన కల్పించామని పి.వి.మదన్ మోహన్ తెలిపారు. కస్టమర్లు తమ గ్యాస్ రాయితీ పొందేందుకు ఈకేవైసి విధిగా చేసుకోవాలని,నాణ్యమైన రబ్బరు ట్యబులు వాడకపోతే ప్రమాద భీమా రాదని తెలిపారు. ఆయిల్ కంపనీలు ఐదు సంవత్సరాల కాలం పనకి వచ్చే సురక్ష రబ్బరు ట్యూబులు అందుబాటులోకి తెచ్చాయని వాటిని వాడాలని కోరారు. కాలం చెల్లిన రబ్బరు ట్యూబ్ వాడేవారి వివరాలు బిల్లుపై పొందుపరచడం జరిగిందని అదేవిధంగా ఈ కేవైసి డ్యూ వివరాలను కూడా అందిస్తున్నామని తెలిపారు... కస్టమర్లు ఓటిపి చెబితే మాత్రమే సిలిండర్ అందించే విధానం అమలులో వుందని తెలుపుతూ రీఫిల్ కొరకు వాట్సప్ నంబరు 8454955555 ఉపయోగించాలని కోరారు...గ్యాస్ ప్రమాదాలు జరుగకుండా వుండేందుకు కస్టమర్లు జాగ్రత్తగా వుండాలని వంట పని కాగానే స్టౌ రెగ్యులేటర్ నాబులు ఆఫ్ చేయాలని,వంట గ్యాస్ ప్లాట్ ఫాం కలిగివుండాలని,గాలి బయటికి పోయేందకు వీలుగా వెంటిలేషన్ మండడానకి ఆస్కారం వున్న వస్తువులు వంటగదిలో వుండరాదని పేర్కొన్నారు. మనం పొందే 14.2 కిలోల సిలిండర్ బహిరంగ మార్కెట్లో 1400 కన్న ఎక్కువగా వుంటుందని కాని ప్రజలపై ఆర్థిక భారం వుండకూడదని ?920 కి అందిస్తున్నాయి.. కాబట్టి సిలిండర్ అవసరాన్ని బట్టి వాడాలని మదన్ మోహన్ కోరారు. కార్యక్రమంలో భాగంగా కేట్ కట్ చేసి మిఠాయిలు అందచేసారు... సిబ్బందిని కండువాలతో సత్కరించారు... ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కస్టమర్లు గోపాల్ రెడ్డి,కరాటే రమేశ్,సుధాకర్ రెడ్డి స్టాఫ్ పవన్,శరత్,భరత్,భరత్ రెడ్డి,

సరిత సీనియర్ డెలివరీ సిబ్బంది కనుకయ్య,భాస్కర్,సురేశ్,ప్రభు,దామోదర్, ప్రశాంత్,కుమార్,సాగర్,నర్సయ్య,

రాంబాబు, సీను, రాజు, హరిశ్, కమలాకర్, అనీల్, సురేశ్, ప్రేమ్ చిన్న, సమ్మయ్య, పాల్గొన్నారు.

## సమాచారం అడిగితే కక్ష సాధింపు చర్యలా...?



తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 : సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరితే తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓ రిటైర్డ్ ఉద్యోగి తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సుమారు 23 మంది వివిధ రకాల వాణిజ్య, వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకున్న విషయంపై సమాచార హక్కు చట్టం కింద అదే ప్రాంతానికి చెందిన ముదిగంటి రఘునాథ్ రెడ్డి గ్రామం ఇప్పలపల్లి, 86 సంవత్సరాల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సమాచారం కోరినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల నుండి సరైన స్పందన లేకపోవడంతో సమస్యను హైదారాబాద్ ప్రజా దర్బార్ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఏట్టకేలకు స్పందించిన అధికారులు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో పవన్ సమక్షంలో ఈ నెల 3న విచారణ చేపట్టగా.. ఆ సమయంలో తనపై దుకాణ సముదాయ ఏర్పాటు చేసుకున్న పలువురు దుర్భాషలాడినట్లు ఆరోపించారు. తక్షణమే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై వీణవంక పోలీస్ స్టేషన్ లో ఈ నెల 10న, కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ కి ఈ నెల 13న సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తనకు మోతుకు కోమాల్ రెడ్డి, గడ్డం నారాయణ, కళ్యాణ్ ల నుండి బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో వారి నుండి తనకు రక్షణ కల్పించాల్సిందిగా కోరుతున్నట్లు చెప్పారు.

# సి ఓ ఇ బాలురను క్యాంపస్ నుండి తరలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా తల్లిండ్రులచే ఆందోళనలు చేపడుతాం.

**– టిజిపిఏ రాష్ట్ర కమిటి డిమాండ్**



తొలిఅడుగు, హుజురాబాద్, మే 15 : 2006 లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రగతిశీల గురుకుల విద్యాలయాలు మూడింటిని ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్ కు రెండు వైజాగ్, కడప ఉత్తర తెలంగాణ లో కరీంనగర్ జిల్లా లోని తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లో సి ఓ ఇ బాల, బాలికలకు కేటాయించగా నాటి నుండి నేటి వరకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సి ఓ ఇ విద్యాలయం విద్యార్థులు నీట్, ఎంసెట్, ఐఐటి, ఎన్ఐటి లా లోనే కాకుండా అన్ని రంగాలలో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత అలుగునూర్ సి ఓ ఇ విద్యా సంస్థలది అని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన సి ఓ ఇ అల్గునూరు లో చదువుతున్న బాలురను వేరు వేరు జనరల్ గురుకులాలకు పంపించే కుట్రను తీవ్రంగా ఖండించారు.

అట్టి నిర్ణయాన్ని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని వెంటనే వెనక్కి తీసుకొని అలుగునూర్ గురుకులాన్ని విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పై విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే దిశగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ బుధవారం కరీంనగర్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలుగునూర్ సి ఓ ఇ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం సమావేశం అయి నాటి నుండి నేటి వరకు బాల, బాలికలు ఒకే క్యాంపస్ లో ఉన్నత విద్యలను అభ్యసించే విధంగానే చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. బాలురను యధాతథంగా ఉంచాలని లేనిచో టి జి పి ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్, శేఖర్, పాఠశాల మరియు కళాశాల సి ఓ ఇ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# 55,06,300 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 55 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు





తొలిఅడుగు, మణుగూరు, మే 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం లో తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మణుగూరు మండలానికి చెందిన 55 మందికి 55,06,300 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం గారు వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ%ొ% సబ్బంద వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు,మణుగూరు మండలానికి కోట్ల నిధులు సమకూర్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, పేద ప్రజల శ్రేయస్సు కొరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, సన్న ధాన్యం పంటకు 500 బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు,ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియచేసారు,అదేవిధంగా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని తీవ్ర ఎండలకు బయట తిరగొద్దని తెలియచేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు

ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో ఇమ్మానియేల్ గారు, ఎంపీడీఓ,శ్రీనివాసరావు గారు,మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గారు, గారు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ గారు,టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గారు, మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు గారు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు

# రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తాం, జూలూరుపాడుల మండలం లో సందర్శించిన కలెక్టర్

**– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



తొలిఅడుగు, జూలూరుపాడు, మే 15 : జూలూరుపాడు మండలంలో ఉదయం 7:30 గంటలకే కలెక్టర్ జితేష్ పాటిల్,ఇంకుడు గుంతలను మునగ తోటను క్యాటిల్ షెడ్డును. వేసవి కాలంలో పిల్లలకు ఆటపాటలపై శిక్షణ లను పరిశీలించారు. మొదట మాచిపేటలో ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు అనంతరం గొపా తండాలో బాల్య అనే రైతుమునగ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా బాల్యను ఆయన అభినందించారు. మునగ చెట్లకు ఉన్న కాయలను చూసి ఆయన ఆనందం వ్యక్తం చేశారు మార్కెటింగ్ ధరలను అడిగి తెలుసుకున్నారు కొనుగోలుదారులే రైతుల వద్దకు వస్తున్నారని రైతు చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు.మునగ పంట వల్ల రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని అన్నారు అలాంటి నీటిని వృధాగా పోనిచ్చుకోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలకు పెంచుకునేందుకు అవకాశం ఉందని అన్నారు,దండుమిట్ట తండాలో క్యాటిల్ షెడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించి రైతుతో మాట్లాడారు రైతు చెప్పిన ప్లానింగ్ ను కలెక్టర్ మెచ్చుకున్నారు సాంకేతిక సలహాలు కావలిస్తే ప్రభుత్వం నుండి అందిస్తామని అన్నారు.

**కలెక్టర్ వద్ద ఇందిరమ్మ ఇండ్ల ప్రస్తావన**

కలెక్టర్ పర్యటనలో, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని లిస్టులో పేర్లు రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వారికి అర్థమయ్యేలా వివరించారు. అర్హులు ఎక్కువ ఉన్నందున అందరికీ ఒకేసారి ఇండ్లు ఇవ్వడం సాధ్యం కాదని అలా అని లిస్టులో పేర్లు లేకపోవడం అనేది ఏమి ఉండదని తొలి దశ లో కొందరికి మలిదశలో మరికొందరికి ఇండ్లు ఇచ్చే ఏర్పాటు జరుగుతుందని ఎవరు ఇండ్లు రాలేదని లిస్టులో పేరు లేదని బాధపడాల్సిన పనిలేదని చెప్పారు.

# రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవసం బాగుపడినట్టు చరిత్ర లేదు



తొలి అడుగు, షాద్ నగర్, మే 15: షాద్‌నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో బీజేపీ పరుఖ్‌నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో, షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందే బాబయ్య రైతులనుపరామర్శించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి నష్టపోయిన ఘటనలపై పరిశీలన జరిపారు.మార్కెట్ యార్డులో నష్టపోయిన పంటలను, అక్కడే గడుపుతున్న రైతుల సమస్యలను నేరుగా విని వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, “రైతు ఏడ్చినా రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవసం బాగుపడిన చరిత్ర లేదు. రైతు పెంచిన పంటపై మక్కువ, తండ్రికి కొడుకుపై ఉండే ప్రేమకంటే తక్కువ కాదు” అన్నారు.మార్కెట్ యార్డ్‌లో 8%-%10 రోజులుగా వడ్లు పెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు ఈరోజు రాత్రి వర్షంలో తడిసి ధాన్యంతో రైతులు విలవిల్లాడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకుండా నిర్లక్ష్యం చూపుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని తడిచిపోయినా సరే ఒకే ధరతో కొనుగోలు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో గిట్టుబాటు ధరగా క్వింటాలకు ?2300 కేటాయించింది. కానీ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటను సరిగ్గా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రైతుల కష్టాన్ని పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచింది. ఎండిన వడ్లా నానిన వడ్లా అన్న తేడా లేకుండా ఒక్కటే ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే బీజేపీ రైతులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనకు దిగుతుందని బాబయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్చాల మురళి, ప్యాట అశోక్,వంశీకృష్ణ ,కుర్మయ్య ప్రశాంత్ ,రాము, రిషికేశ్, జమ్ముల నరసింహ,అంజి, శివలింగం, కృష్ణ హనుమంత్ శివశంకర్ అజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వేయించిన జీడిపప్పు ఎక్కువగా తింటున్నారా..?




తొలిఅడుగు, జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే కొంతమంది రుచికోసం ఈ జీడిపప్పును వేయించుకుని తింటుంటారు. దీంతో రుచి పెరుగుతుంది. అయితే, వేయించిన జీడిపప్పు మంచిదా..? లేదంటే..పచ్చి జీడిపప్పు మంచిదా అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఇలా వేయించిన జీడిపప్పుతోనూ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జీడిపప్పులు ఎంతో రుచికరంగా ఉంటాయి.ఇవి ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పులో మోనోఅన్‌శాచురేటెడ్ పుష్కలంగా లభిస్తుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. జీడిపప్పులో మెగ్నీషియం ఎముకలు, దంతాలకు అవసరం. జీడిపప్పులో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. కళ్ళను రక్షించడంలో జీడిపప్పు ఎంతో మేలు చేస్తుంది. జీడిపప్పులోని జింక్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. జీడిపప్పులోని మెగ్నీషియం, విటమిన్ బి6 ఇతర పోషకాలు జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుతాయి. వేయించిన జీడిపప్పులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. జీడిపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ చర్మ సమస్యలు రాకుండా చూసుకుంటాయి. దీంతో స్కిన్ బాగుంటుంది. జీడిపప్పు తినడం వల్ల మెగ్నీషియం బాగా అందుతుంది. ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలకు సంబంధించిన సమస్యలు రావు. జీడిపప్పులో జింక్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడానికి సహాయపడుతుంది. జీడిపప్పు తింటే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. వేయించిన జీడిపప్పులో కేలరీలు తక్కువగా ఉంటాయి. వాటితో పాటుగా ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ ఉంటాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి వేయదు. బరువు అదుపులో ఉంటుంది. జీడిపప్పులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ గిండలు తినడం వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల సమస్యలకు దూరంగా ఉండొచ్చు. వేయించిన జీడిపప్పు తినడం వల్ల కంటి సమస్యలు ఉండవు. కంటిచూపు మెరుగుపడుతుంది. కంటి సమస్యలకు దూరంగా ఉండడానికి అవుతుంది. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హృదయ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతాయి.

# ప్రి క్వార్టర్స్‌కు ఆకర్షి, ఉన్నతి




తొలిఅడుగు, థాయిలాండ్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి ఆకర్షి కశ్యప్, ఉన్నతి హుడా ప్రవేశించారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో ఆకర్షి కశ్యప్ మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో 21-16, 20-22, 22-20తో ఎగ్జిన్ సుగియామా(జపాన్)పై విజయం సాధించింది. 17ఏళ్ల ఆకర్షి తొలి గేమ్‌ను సునాయాసంగా చేజక్కించుకున్నా.. రెండో గేమ్‌ను ముగించడానికి చెమటోడ్చాల్సి వచ్చింది. ఇక ఉన్నతి హుడా 21-14, 18-21, 23-21తో నితిత్‌కరారు(ఇండోనేషియా)పై చెమటోడ్చి నెగ్గింది. మరో పోటీలో సంతోష్ రామ్‌రాజ్ 19-21, 7-21తో 8వ ర్యాంక్ క్రీడాకారిణి, సింగపూర్‌కు చెందిన యో-జి-మిన్ చేతిలో ఓటమిపాలైంది. ఇక మాల్విక బన్సోద్ 21-12, 13-21, 21-17తో సింగపూర్‌కు చెందిన నిషిహాన్‌పై పోరాడి గెలుపొందగా.. అనుపమ ఉపాధ్యాయ 11-21, 9-21తో 7వ ర్యాంకర్ థాయిలాండ్ కు చెందిన ఇంటనాన్ చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. ప్రధాన టోర్నీకి అర్హత సాదించిన తరుణ్ మన్నేపల్లి, స్టార్ షట్లర్లు లక్ష్యసేన్, ప్రియాన్షు రాజ్‌వత్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.

# గంభీర్‌పై అలకతోనే సీనియర్ల రిటైర్మెంట్?



తొలిఅడుగు, స్వల్ప వ్యవధిలో ముగ్గురు టీమిండియా సీనియర్ క్రికెటర్లు టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం సంచలనంగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్‌గవాస్కర్ సిరీస్ మధ్యలోనే సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ హఠాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ నిర్ణయం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. సిరీస్ మధ్యలో అశ్విన్ అప్పట్లో తీసుకున్న రిటైర్మెంట్ నిర్ణయంపై పలు కథనాలు వినిపించాయి. టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ వైఖరీతో విసుగు చెందిన అశ్విన్ ఏకంగా అంతర్జాతీయ క్రికెట్‌కే వీడ్కోలు పలికేశాడు.అశ్విన్ నిర్ణయం అప్పట్లో భారత క్రికెట్‌లో పెను ప్రకంపనలు సృష్టించింది. ఇక ఇటీవల కాలంలో మరో ఇద్దరు సీనియర్ క్రికెటర్లు కూడా సంప్రదాయ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ అనూహ్యంగా టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. మరి కొంతకాలం పాటు అతను టెస్టుల్లో కొనసాగడం ఖాయమని అందరూ భావించారు. కానీ అందరిని విస్మయానికి గురి చేస్తూ రోహిత్ టెస్టు క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. తాజాగా మరో స్టార్ ఆటగాడు, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి కూడా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ చెప్పేశాడు. కనీసం రెండు మూడేళ్ల పాటు టెస్టు క్రికెట్‌లో కొనసాగే ఫిట్‌నెస్ కోహ్లికి ఉంది. అయినా అతను అనూహ్యంగా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకోవడం భారత క్రికెట్‌లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాన కోచ్ గంభీర్‌తో పడకనే కోహ్లి ఈ నిర్ణయం తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ముందు నుంచే గంభీర్‌కు సీనియర్లపై మంచి అభిప్రాయం లేదు. ఐపిఎల్‌లో వివిధ జట్లకు కోచ్‌గా వ్యవహరించిన గంభీర్ సీనియర్లపై చిన్నచూపు చూశేవాడు. అతని వైఖరి నచ్చక భారత్‌తో పాటు విదేశాలకు చెందిన క్రికెటర్లు సయితం ఆయా ఫ్రాంచైజీలకు గుడ్‌బై చెప్పేసిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా అశ్విన్, రోహిత్, కోహ్లిలు తీసుకున్న రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కూడా గంభీరే ప్రధాన కారణంగా ఉన్నాడని వార్తలు వినవస్తున్నాయి. సీనియర్ల కంటే యువ ఆటగాళ్లపైనే గంభీర్ ఎక్కువ నమ్మకాన్ని ఉంచుతాడు. కోల్‌కతాను మెరుగైన జట్టుగా తీర్చిదిద్దడంలో గంభీర్ కీలక పాత్ర పోషించాడు. సీనియర్లు జట్టులో ఉన్నా అతను మాత్రం యువకులపైనే ఎక్కువ నమ్మకం ఉంచేవాడు. తాజాగా టీమిండియాలో కూడా గంభీర్ వైఖరీనే అవలంభించాడు. ఇది సీనియర్లకు రుచించలేదు. అందుకే ఒకరి వెంట ఒకరు ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇలా కీలక ఆటగాళ్లు జట్టుకు దూరం కావడంతో దాని ప్రభావం టీమిండియాపై బాగానే చూపే అవకాశం ఉంది. అయితే దీనిపై ఇప్పటి వరకు గంభీర్‌తో సహా కోహ్లి, అశ్విన్, రోహిత్‌లు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# విరాట్ స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకోండి:



తొలిఅడుగు, కింగ్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించింది అభిమానులందరికీ షాక్ ఇచ్చాడు. ప్రతిష్టాత్మక ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీతో పాటు రోహిత్ కూడా రిటైర్ అవ్వడం జట్టుకు గట్టి దెబ్బే అని చెప్పుకోవాలి. అయితే విరాట్ రిటైర్ అవ్వడంతో అతని స్థానంలో జట్టులోకి ఎవరకు వస్తారనే చర్చ జరుగుతోంది. ఓపెనర్లుగా శుభ్‌మాన్ గిల్, యశస్వీ జైస్వాల్‌లు బరిలోకి దిగుతారనేది స్పష్టమవుతోంది. కానీ, సమస్యల్లా కోహ్లీ బ్యాటింగ్ చేసే నాలుగో స్థానానిదే. ఈ ప్లేస్ ఎవరిని తీసుకుంటారా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే టీం ఇండియా లెజండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే ఈ సమస్యకు ఓ పరిష్కారాన్ని సూచించారు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టి ప్రస్తుతం ఐపిఎల్ ఆడుతున్న కరుణ్ నైర్‌ని జట్టులోకి తీసుకొని అతన్ని నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి పంపించాలని కుంబ్లే అన్నారు. దేశవాళీ క్రికెట్‌లో అతను పరుగుల వరద పారించాడని.. పైగా అతను కౌంటీ క్రికెట్‌లో కూడా ఆడాడని.. తద్వారా ఇంగ్లండ్ పరిస్థితులు అతనికి తెలుసని పేర్కొన్నారు. అతని వయస్సు 30 దాటిన ఇంకా యంగ్‌గానే ఉన్నాడని తెలిపారు. అతనికి అవకాశం లభిస్తే యువ ఆటగాళ్లకు ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడాలనే ఆసక్తి పెరుగుతోందని కుంబ్లే స్పష్టం చేశారు.

# మూడో ర్యాంక్‌లో హర్మన్‌ప్రీత్ సేన



తొలిఅడుగు, అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో హర్మన్‌ప్రీత్ సేన సత్తా చాటింది. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత్ 8రేటింగ్ పాయింట్లు జమ చేసుకొని 2వ ర్యాంక్‌లో ఉన్న ఇంగ్లండ్‌కు చేరువైంది. శ్రీలంక వేదికగా జరిగిన ముక్కోణపు సిరీస్ టైటిల్‌ను చేజిక్కించుకున్న హర్మన్‌ప్రీత్ సేన ఖాతాలో ఎనిమిది రేటింగ్ పాయింట్లు జమ అయ్యాయి. తాజా ర్యాంకింగ్స్‌లో భారత్(121 రేటింగ్ పాయింట్లు) 3వ స్థానంలో నిలువగా.. ఇంగ్లండ్(127) 2వ స్థానంలో ఉంది. ఇక ఆస్ట్రేలియా మహిళల జట్టు 167 రేటింగ్ పాయింట్లతో మిగతా జట్లకు అందనంత దూరంలో టాప్‌లో కొనసాగుతోంది. ఇక న్యూజిలాండ్(96), దక్షిణాఫ్రికా(90) టాప్-5లో నిలువగా.. శ్రీలంక(82), వెస్టిండీస్(72), బంగ్లాదేశ్(79), పాకిస్తాన్(78) టాప్-10లో చోటు దక్కించుకున్నాయి.

# నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం




తొలిఅడుగు, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, భారత దిగ్గజ అథ్లెట్ నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం లభించింది. టెరిటోరియల్ ఆర్మీలో నీరజ్‌కు లెఫ్టినెంట్ కర్నల్ గౌరవ హెూదాను ప్రదానం చేశారు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఇది ఈ ఏడాది ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వస్తుందని ఆ ప్రకటలో వెల్లడించింది. గతంలో నీరజ్ చోప్రా భారత సైన్యంలో సుబేదార్‌గా వ్యవహరిచారు. తాజాగా ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన లెఫ్టినెంట్ కర్నల్ హెూదా లభించింది. టోక్యో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో ఒలింపిక్స్ అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం సాధించిన తొలి భారత క్రీడాకారుడిగా అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అంతేగాక పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో కూడా నీరజ్ పతకం సాధించారు. ఈ క్రీడల్లో ఆయన రజతం గెలిచారు. కాగా, నీరజ్‌కు పలు ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు లభించాయి. కేంద్ర ప్రభుత్వం నీరజ్‌కు పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. అంతేగాక భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యా న్‌చంద్ ఖేల్రత్న పురస్కారాన్ని కూడా నీరజ్ అందుకున్నారు. అంతేగాక 2022లో పద్మశ్రీ అవార్డు కూడా నీరజ్‌ను వరించింది. కాగా, భారత క్రీడారంగానికి చెందిన ఎంఎస్ ధోనీ, కపిల్ దేవ్, అభినవ్ బింద్రా తదితరులు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ హెూదాను దక్కించుకున్నారు. తాజాగా వీరి సరసన నీరజ్ చోప్రా చేరారు.